# పనిదొంగ

## ఎమ్.భండారి

దీపికకు ఇంతటి విషమ పరీక్షనెదుర్కోవలసి వస్తుందని కలలోకూడా అనుకోలేదు. హంటర్ చేతబట్టుకుని అందర్నీ ఆడించేస్తూ జీవితాంతం మహారాణిలా బతికెయ్యగలననుకుంది. ఇప్పటివరకు అలాంటి జీవి తమే గడిపింది.

ఈ పరీక్ష వేరెవ్వరో పెట్టివుంటే 'ఐడోంట్ కేర్' అంటూ విధిలించుకుని, తప్పించుకునేది. కాని స్వయాన పెద్దన్న కల్యాణ్ పెట్టాడు. నిన్నటి వరకు దీపికను అత్యంత గారాభంగా పెంచుకొచ్చిన వాడు ఇతడే.

తనకిష్టంలేని పనులు ఎవరైనా అప్పగిస్తే తప్పించుకోలేని పరిస్థితి ఏర్పడితే దాన్ని అడ్డదిడ్డంగాచేసి, ఆ పని చెడగొట్టి ఇంకోసారి ఇలాంటి పనులు చెప్పించుకోకుండా బతికిపోతారు. దీపిక ఈ పని నుండి తప్పించుకోలేదు, చెడగొట్టనులేదు. ఒకవేళ చెడగొట్టినా తిరిగి తానే బాధపడాల్సి ఉంటుంది.

ఇంతకీ విషయమేంటంటే దీపిక ముగ్గురు అన్నల తర్వాత పుట్టిన ఏకైక ముద్దుల చెల్లెలని ఆ ముగ్గరన్నలే కాదు, తల్లిదండ్రులు కూడా ఎంతో గారాభంగా పెంచారు. దీపిక ఈ అతిగారాభాన్ని దుర్వినియోగ పరచుకోలేదు, చదువులో,ఆట, పాటల్లో అన్నింటా తానే ముందుంటూ అందరూ గర్వపడే విధంగానే పెరిగింది. కాకపోతే ఆడపిల్లలు ఇంటిపనులు చేస్తేనే ముద్దంటారు కదా!

ఇదిగో ఈ పనుల దగ్గరే బ్యారుమంటుంది. తిన్న కంచం కూడా పక్కనబెట్టదు. చిత్రలేఖనంలో ఎన్నో బహుమతులు కైవసం చేసుకున్నా ఇంటిముంగిట ఓ ముగ్గుపెట్టడానికి కూడా బద్ధకించే దీపికను 'పనిదొంగ' అనక మరేమంటారు?

వీళ్ళ కుటుంబ సభ్యులే ఈ మహాతల్లిని జేజమ్మను చేస్తే ఫర్వాలేదు. ఈ ఇంటికి పెద్ద కోడలిలా వచ్చిన కల్యాణ్ భార్యకూడా ఇంచుమించు తన వయస్సుకు దగ్గరగా ఉన్న మరదల్ని తన కూతురే అంటూ పరిచయం చేస్తూ ఉంటుంది.

ఇక దీపికకు ఓ మేనత్త, ఆవిడకు తనకు వరసయ్యే కొడుకు ఉన్నాడు. కన్న తల్లయిన లక్ష్మమ్మే కొంచెం నయం. కూతురికి కంచంలో ఇన్ని మెతుకులు పడేసి చేతికి, మూతికి కూడా పనిబెట్టిస్తుంది

కాని మేనత్త వజ్రమ్మ మాత్రం చేతివేళ్ళతో ముద్ద పిసికి నోట్లో పెట్టు కునేంత కష్టం కూడా తన కోడలు పడకూడదని ఎప్పుడూ పుట్టింటికి వచ్చినా గోడలు దూకే వయస్సుకి వచ్చిన మేనకోడలికి గోరుముద్దలు తినిపిస్తుంది. మరీ ఇంత గారాభం అవసరమా? అని ప్రశ్నిస్తేకాబోయే మొగుడితో సహా రెండు కుటుంబాల వారు 'అవసరమే' అంటూ దభాయిస్తారు.

ఇప్పుడైతే పదిమందికి పప్పన్నం పెట్టించేసి దీపికా వెడ్స్ భాస్కర్ అన్న వినైల్ బోర్డుమీదికెక్కి కూర్చుని ఈ బావామరదళ్ళు కాస్తా భార్యాభర్తలయ్యారు.

పెళ్ళి సందడంతా ముగిసింది. ఈ రెండు కుటుంబాల సభ్యులు తప్ప అందరూ బంధువులు వెళ్ళిపోయారు.

కల్యాణ్ నగరశివారులో ఓ ప్లాటుకొనిఅందులో తన మినీ స్వర్గాన్ని నిర్మించుకుంటున్నాడు. అదింకాపూర్తి కాలేదు. అత్రంగల మగాడాయే. అందరూ ఇలా తీరిగ్గా ఉన్నప్పుడే తీసుకువెళ్ళి చూపిద్దామని ఓ మినీబస్సు నేర్పాటు చేసి, పొద్దు, పొద్దునే అందర్నీ బయలుదేర

## బాధామయ గాధలు!

'నా ఈ' బ్రాహ్మణులు
కులవృత్తికి నామంపెడితే
తిరుమల కొండపై గల
శ్రీవారి కల్యాణకట్టలో
భక్తులకు గుండుగీకే దెవరు?
రజకులందరూ
రాజకీయాల్లోకి ప్రవేశిస్తే
బట్టలు వుతికేవారు
లాండ్రీ షాపులు వుండవ్!
గుడిలో అర్చకస్వాములు
ఉద్యోగాలకై ఎగబడితే
దేవునికి ధూపదీప
నైవేద్యాల మాటేమిటి?
చెప్పులు... బూట్లు తయారు
ఆగితే చెప్పుల షాపులు
మూతపడాల్సిందేనా?
పాదరక్షలు లేకుండా నడవకతప్పదా?
నిరుద్యోగ యువతకు
ద్యోగ అవకాశాలు
'నిల్ల'యితే ఘొల్లున ఏడుస్తూ
అడవుల్లో దూరి తుపాకీ ధరిస్తారో
దొంగలు... రౌడీలుగా
తయారవుతారో ఎవరికెరుక?
పురోహితులంతా ఏకమై
బ్రాహ్మణ్యాన్ని మంటగలిపి
పౌరోహిత్యానికి తిలోదకాలిస్తే
ఎంత ఏడ్చి మొత్తుకున్నా...
మంత్రాలతో జరిగే పెళ్ళిళ్ళు
కనుమరుగౌతాయా?
శ్రీవారి ఖర్చుతో నిర్వహించే
సామూహిక వివాహాలకు
మంగళం పాడటమేనా?
కులవృత్తులు... 'కల'వృత్తులై
పోవాలని రాజకీయపార్టీలు
ఇతోధికంగా పాటుపడుతూంటే
మేనిఫెస్టోల్లో చేర్చి
కులవృత్తి నిర్మూలనకై
సమర శంఖారావం పూరిస్తే
ప్రజావసరాలు తీరేదెట్లా?
అందరివీ బాధమయ
గాధలవటం ఖాయం!
పడుపువృత్తి నిర్మూలనపై
కూడా దృష్టిపెడతారా??

ఎస్.వివేకానంద

మన్నాడు. అందరితోపాటు ఇదిగో ఈ పనిదొంగకూడా ఎక్కి కూర్చోబోతుంటే 'నువ్వు రావద్దంటూ' శాసించేసాడు. అంతేకాకుండా లోపలికి తీసుకువెళ్ళి ఏదో పని అప్పజెప్పాడు. అన్న మాటకు ప్రాణమిచ్చే దీపిక అన్న అప్పజెప్పిన పని ఎంత కఠినాతి కఠినమైనదే అయినా, తాను చేయగలనో లేదో తెలియకున్నా 'సరే'నంటు తలాడించేసింది. అంతేకాకుండా తాను ఇంటి నుండి బయటికి పారిపోకుండా, బయటి వ్యక్తులు ఇంట్లోకి రాకుండా బయటనుండి తాళాలు వేసి వెళ్ళమంది.

ఇంతకి దీపిక కప్పజెప్పిన పనేంటంటే వీళ్ళందరూ వెళ్ళి ఆ కొత్తింటిని చూసి రావడానికి ఎంతలేదన్నా మిట్ట మధ్యాహ్నం దాటుతుంది. ఆ వచ్చేసరికి మా అందరికి నువ్వే అన్ని వండి సిద్ధం చేయాలన్నది కళ్యాణ్ ఆదేశం. ఇది పెద్ద శిక్షేకదా!

మొన్ననే పెళ్ళి జరిగిన ఇల్లు కాబట్టి పెళ్ళికని తెచ్చిన ఉప్పులు, పప్పులు లాంటి రేషనంతా మిగిలివుంది. ఓ కొత్తిమీర కట్టకైనా బయటికి వెళ్ళాల్సిన అవసరం లేదు.

దీపికకంటే పనిదొంగ కాని తన స్నేహితురాళ్ళందరూ కాదు కదా! మిగతా వాటిల్లో దీపికతో పోటీపడలేక

క్యాటరింగ్ రంగంలో కృషిచేసి బహుమతులు కైవసం చేసుకున్న దమయంతి అనే స్నేహితురాలు వీళ్ళ పేటలోనే కూతవేటు దూరంలోనే ఉంటుంది. అయినా సాయంగా పిలవలేదు. పెళ్ళి సందట్లో గమనించలేదు. తన సెల్‌లో కనీసం మిస్‌డ్‌కాల్ ఇవ్వగలంత రేషనన్నా మిగుల్చుకోలేదు. వీళ్ళను పంపాక సెల్‌ను పూర్తిగా ఆఫ్‌చేసి తన అడ్వెంచర్లు ప్రారంభించింది.

కల్యాణ్ చెల్లెలికి ఏం పని అప్పజెప్పాడు ఎవరికి చెప్పలేదు. నిర్మాణంలో ఉన్న ఆ బొమ్మరిల్లు సాలర్జంగ్ మ్యూజియం కాదు కదా! ఏదో అలా పైపైన చూసి తిరిగి రావచ్చు. కాని కల్యాణ్ వాళ్ళను దార్లో గుళ్ళు, దర్గాలు గట్రా చూపుతూ టైంపాస్ చేయించసాఆడు. అసలే పిసినిగొట్టు కూడా అయిన కల్యాణ్ వాళ్ళకు దారిలో ఓ సమోసాలాంటివి కూడా రుచిచూపించక కడుపు మాడ్చీ ఎంతలేదన్నా మూడున్నరగ్గాని ఇంటికి చేర్చలేదు.

ఇంటికి కొద్ది దూరంలో ఉన్నప్పుడు చెప్పాడు. దీపికకి అప్పజెప్పిన పనేంటో ఒక్కొక్కరు ఒక్కోరకంగా దీపిక కష్టాల్ని అంటే కూరగాయలు తరుగుతూ వేలు కోసుకున్నట్టు ఒకరు, మరుగుతున్న సాంబారులో గరిటెకు బదులుగా చెయ్యి పెట్టి చెయ్యి కాల్చుకున్నట్టు ఒకరు ఇలా అందరూ ఒకోరకంగా అతిగా ఊహించు కుంటూ పాపం కల్యాణ్‌ని శాపనార్థాలు పెట్టసాగారు.

## అమ్మ

కమ్మని కావ్యం
తీయని రాగం
క్షమా గుణం
ప్రేమాలయం!

## కాన్వెంట్ స్కూల్స్

అ...ఆ...లు
అటకెక్కాయి
ఎ...బి...సి...డి...లు
వీపెక్కాయి!

## విలువ

'సున్న'
అయితేనేం?
తెలుగు భాషకు
గణితానికీ
అదే జీవం!

## సూర్యాస్తమయం

పశ్చిమ దిక్కున
టమోటా పండు
చెపుతోంది
టా!... టా!...

బొబ్బిలి జోసెఫ్

## కృషితో నాస్తి...!

పడిలేస్తూ
గూడల్లుతూ సాలీడు
ప్రయత్నం!
తర్వాత విశ్రాంతిగా
గూటిలో
విజయం!
సహనం
ప్రయత్నం
విక్రమార్కుడి కథనం!
ఎవరికైనా
ఇది ఆదర్శం
పరవసానం
విజయకేతనం!
గెలుపు, ఓటములే
జీవితం!
మడమత్రిప్పకపోతేనే
చీకటి తర్వాతి
ప్రభాతం!

పి.సుబ్రహ్మణ్యామహర్షి

## లోపలి మనిషి

ఎవరో తలుపు తట్టారు
గుమ్మం ముందు నిలబడి
ఆర్తితో సమాయత్తమవుతున్నట్లుగా
ఏదో అలికిడి
ఆత్మలోకి తొంగి చూసింది
అవని మీద అంతా
అదృశ్యమైన అతడి చిరునామాలు ఉన్నాయి
కిటికీ తెరచి చూసేటప్పటికీ
నిన్నటి కాలి నడకల జాడలు
వెకిలిగా వెక్కిరిస్తున్నాయి.
గుమ్మం దగ్గర ఎవరూ లేరు
చెదిరిన నిద్ర
మడతలు మడతలుగా విడిపోయి
చెరిగిపోయింది
మగత మసకగా తేలిపోతున్నపుడు
నాలో నేను ఒక్కణ్ణి చూసుకున్నాను
అతనెపుడే మృదుశాలిగానే ఉంటాడు
నిరంతరం
మనిషిగా నిలబడడంకోసం తపిస్తుంటాడు
ఆత్మలోపలి నుంచి
అలవోకగా అంతరంగంలో
కదిలే నిరంతర
ప్రవాహం అతడు
అతడు ఎవరో కాదు
ముసుగులు ధరించని లోపలి వ్యక్తి!!

*మండాది గోపీనాథ్*

పాపం చెల్లాయి మంచి పనిమంతురాలేనంటు చూపేందుకు చేసిన ప్రయోగం కారణంగా చివరికి పెళ్ళాం చేత కూడా చివాట్లు తిన్నాడు.

మొత్తానికి వీళ్ళు ఇంటికి చేరుకునేసరికి దీపిక ఏం మహాత్యం చేసిందో గాని ఇంట్లోంచి ఘుమ, ఘుమ వాసనలు గుప్పుమన్నాయి. అందరేమోగాని భాస్కర్‌కు కల్యాణ్ చెప్పినప్పటి నుండే కాళ్ళల్లో వణుకు మొదలయ్యింది. మధ్య నుండి పారిపోలేక ఇంటిదగ్గర బస్సు ఆపంగానే నాక్కొంచెం పనుందంటూ పారిపోజూసాడు. ముగ్గురు బామ్మర్దిల్నెదిరించె సత్తా ఎక్కడిది. అందరూ ఆకలిగొని ఉన్నారు. అందుకే వాళ్ళకాళ్ళు డైనింగ్ టేబుల్ వైపే లాక్కెళ్ళాయి. డైనింగ్ టేబుల్‌మీద ఉన్న డిష్‌లవంక, వాటిల్లో ఉన్న వంటకాలవంకా ఆశ్చర్యంతో చూడసాగారు. జానపద, పౌరాణిక సినిమాల్లోచూపిన అద్భుతాల్ని తలపించసాగింది. ఓ టీ కూడా కాయడం రాదనుకున్న దీపిక ఎంతలేదన్నా పదిహేనురకాల వంటకాల్ని ఒక్కత్తె ఎవరి సాయం లేకుండా చేయగలిగిందంటే ఆశ్చర్యమేకదా!

అందరూ ఆకలిగొని ఉన్నారు. పైగా రుచికరమైనవి ఊరిస్తున్నాయి. అందుకే వండిన దీపిక తప్ప అందరూ ఒకేసారి భోజనానికి కూర్చుని ఆవురావురుమంటూ తింటుంటే దీపిక ఆనందం చెప్పతరమా? మొదట పారిపోజూసిన భాస్కర్ కూడా రుచి మరిగాక ఇతరుల కంచాల్లోంచి లాక్కుని తినసాగాడు.

దీపిక వడ్డించాల్సిన పోస్టులో ఉంది. అయినా ఎవరు అవకాశమివ్వక ఎవరికి వారే డిష్‌లలోంచి కంచాల్లోకి గుమ్మరించుకుంటూ ఘటోత్కచుడే నయమనిపించసాగారు. వీళ్ళకంటే ప్రస్తుతం భోజనానికి కూర్చున్న మూడు తరాల స్త్రీలు కూడా రకరకాల వంటకాలలో చెయ్యి తిరిగినవాళ్ళే, మగాళ్ళంతా ఏవేవో స్టార్ హోటల్లన్నింటా చేతులు కడుక్కున్నవారే అయినా దీపిక వండిన వాటి రుచే వేరుగా వుంది. అదుకే ఎలా వండావని అందరూ అడిగారు.

''అమ్మా... ఆశ, దోశ, అప్పడం, వడ నేనెందుకు చెబుతాను. చెప్పనే చెప్పను'' అంటూ మొండికేసింది.

కాని దీపికకు సవతిలాంటి వ్యక్తి కూడా ఉంది. దీపిక ఆవులించకుండానే పేగులు లెఖ్ఖబెట్టెయ్యగల శాల్తీ ఎవరంటారా? సెంచరీ పూర్తి చేసినా ఇప్పటికి దీపికకంటే ఛలాకీగా ఉంటూ మనవరాల్ని ఓడిస్తూ గెలిపించేసే దీపిక నాయనమ్మ.

ప్రస్తుతం దీపిక గరిటెలాడించిన పాకాలలో భక్ష్య, భోజ్య, లేహ్యాది ఏది వదిలిపెట్టక రుచిచూసిపెట్టి దీపికను దగ్గరికి పిలిచి చెవిలోనేచెప్పింది. అవి ఎలా వండిందో ప్రత్యక్షంగా చూసినట్టు. అంతే దీపిక పైప్రాణాలు పైనే పోయాయి ముదుసలి దాని తెలివికి.

33